# ప్రత్యక్ష పద్ధతిలో సచివాలయం ఎన్నికలు

హైదరాబాద్, నవంబర్ 4 (నమస్తేతెలంగాణ): తెలంగాణ సచివాలయ సంఘం ఎన్నికలు ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించనున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సంఘ భవనంలో సచివాలయ ఉద్యోగుల ఎల్డర్స్ మీటింగ్‌లో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మాధవరం నరేందర్‌రావు మాట్లాడుతూ.. డిసెంబర్‌లోగా ఎన్నికలు నిర్వహించి కొత్త పాలకవర్గాన్ని ఎన్నుకుంటామని వెల్లడించారు. సీనియర్ అధికారుల అభిప్రాయం మేరకు కోఆర్డినేషన్ కమిటీతోపాటు తెలంగాణ సచివాలయ ఆఫీసర్స్ అసోసియేషన్, సెక్షన్ ఆఫీసర్స్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్, ఉమెన్ అసోసియేషన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ప్రత్యక్ష ఎన్నికల నిర్వహణకు బైలాస్‌లో సవరణలు చేస్తామని వెల్లడించారు.


























